సంపుటి :02 సంచిక :253 పేజీలు :05

వెల ₹5

# అక్షర దర్బార్

www.aksharadarbar.com

Voice of the people

సోమవారం 15, డిసెంబర్ 2025

## 73 మందికి షోకాజ్ నోటీసులు

ఎన్నికల విధులకు గైర్హాజరు ఫలితం

03

## చెక్ పోస్ట్ లో ఎస్పీ తనిఖీలు



04

## గ్రామాల్లో హోరెత్తిన ఎన్నికల ప్రచారం



# చివరిరోజు తీన్ మార్!

- మూడో విడత పంచాయతీ ఎన్నికలకు ముగిసిన ప్రచార గడువు
- సాయంత్రం 5 గంటల తర్వాత మూగబోయిన మైకులు, ప్రచార సాధనాలు
- చివరి రోజు దుమ్మురేపిన సర్పంచ్, వార్డు అభ్యర్థులు
- గ్రామాల్లో ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధుల సందడి
- ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించిన నేతలు

02

ఉమ్మడి జిల్లావ్యాప్తంగా సోమవారం సాయంత్రం 5 గంటలకు మూడో పంచాయతీ ఎన్నికల ప్రచారం ముగిసింది. మైక్‌లు, ప్రచార సాధనాలు మూగబోయాయి. చివరి క్షణం వరకు అభ్యర్థులు తమ ప్రచారాన్ని ముమ్మరంగా కొనసాగించారు. తమ పార్టీకి చెందిన ప్రధాన నాయకులు, ఎమ్మెల్యేలను గ్రామాలకు రప్పించి ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలో బిజీ బిజీగా గడిపారు. దీంతో గ్రామాల్లో సందడి నెలకొంది. హనుమకొండ జిల్లా దామెర, ఆత్మకూరు, శాయంపేట, నడికూడ మండలాలు, వరంగల్ జిల్లాలో నర్సంపేట, ఖానాపురం, చెన్నారావుపేట, నెక్కొండ మండలాలు, భూపాలపల్లి జిల్లాలో కాటారం, మహాముత్తారం, మలర్, మహదేవపూర్ మండలాలు, ములుగు జిల్లాలో కన్నాయిగూడెం, వాజేడు, వెంకటాపురం మండలాలు, మహబూబాబాద్ జిల్లాలో డోర్నకల్, గంగారం, కొత్తగూడ, కురవి, మరిపెడ, సిరోల్ మండలాలు, జనగామ జిల్లాలోని పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పల మండలాల్లో ఎన్నికల నిర్వహణకు యంత్రాంగం ఏర్పాట్లు చేస్తున్నది. బుధవారం ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఓటింగ్ జరుగనుంది. అదే రోజు మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రారంభం కానుంది. అధికారులు ఇదే రోజు ఫలితాలను వెల్లడించనున్నారు. -అక్షరదర్బార్, ప్రధానప్రతినిధి



## ఆ రెండు గ్రామాలపై అందరి దృష్టి

- బీఆర్ఎస్ ముఖ్య నేతల గ్రామాల్లో తలపడుతున్న ప్రధాన పార్టీలు
- నర్సక్కపల్లి, వరికోల్ లో ఆసక్తి రేపుతున్న పంచాయతీ ఎన్నికలు
- గెలుపెవరిని వరిస్తుందనే అంశంపై ఉత్కంఠ

03




## విజేతలకు కొండా సన్మానం

అక్షరదర్బార్, గీసుకొండ: పంచాయతీ ఎన్నికల్లో వివిధ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ మద్దతుతో బరిలో దిగి గెలుపొందిన విజేతలను మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు సోమవారం సన్మానించారు.

04



అక్షర దర్బార్ Voice of the people





ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు గండ్ర సత్యనారాయణ రావు, రేవూరి ప్రకాష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు చల్లా ధర్మారెడ్డి, గండ్ర వెంకటరమణారెడ్డి




# చివరిరోజు 'తీన్'మార్!

- గ్రామాల్లో హోరెత్తిన ఎన్నికల ప్రచారం
- మూడో విడత పంచాయతీ ఎన్నికలకు ముగిసిన ప్రచార గడువు
- సాయంత్రం 5 గంటల తర్వాత మూగబోయిన మైక్ లు, ప్రచార సాధనాలు
- చివరి రోజు దుమ్మురేపిన సర్పంచ్, వార్డు అభ్యర్థులు
- గ్రామాల్లో ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధుల సందడి
- ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించిన నేతలు

అక్షరదర్బార్, ప్రధానప్రతినిధి : ఉమ్మడి జిల్లావ్యాప్తంగా సోమవారం సాయంత్రం 5 గంటలకు మూడో పంచాయతీ ఎన్నికల ప్రచారం ముగిసింది. మైక్‌లు, ప్రచార సాధనాలు మూగబోయాయి. చివరి క్షణం వరకు అభ్యర్థులు తమ ప్రచారాన్ని ముమ్మరంగా కొనసాగించారు. తమ పార్టీకి చెందిన ప్రధాన నాయకులు, ఎమ్మెల్యేలను గ్రామాలకు రప్పించి ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలో బిజీ బిజీగా గడిపారు. దీంతో గ్రామాల్లో సందడి నెలకొంది. హనుమకొండ జిల్లా దామెర, ఆత్మకూరు, శాయంపేట, నడికూడ మండలాలు, వరంగల్ జిల్లాలో నర్సంపేట, ఖానాపురం, చెన్నారావుపేట, నెక్కొండ మండలాలు, భూపాలపల్లి జిల్లాలో కాటారం, మహాముత్తారం, మలర్, మహాదేవపూర్ మండలాలు, ములుగు జిల్లాలో కన్నాయిగూడెం, వాజేడు, వెంకటాపురం మండలాలు, మహబూబాబాద్ జిల్లాలో డోర్నకల్, గంగారం, కొత్తగూడ, కురవి, మరిపెడ, సిరోల్ మండలాలు, జనగామ



జిల్లాలోని పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పల మండలాల్లో ఎన్నికల నిర్వహణకు యంత్రాంగం ఏర్పాట్లు చేస్తున్నది. బుధవారం ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఓటింగ్ జరుగనుంది. అదే రోజు మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రారంభం కానుంది. అధికారులు ఇదే రోజు ఫలితాలను వెల్లడించనున్నారు.

## - పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రచారం

పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి దామెర మండల కేంద్రంతోపాటు పులుకుర్తి, దమ్మన్నపేట, ఓగులాపూర్, తక్కల్లపహాడ్, ముస్త్యాలపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. పులుకుర్తిలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి బొల్లం స్వప్న వేణుగోపాల్, వార్డు మెంబర్ల గెలుపు కోసం ప్రచారం చేశారు. దామెరలో సర్పంచ్ అభ్యర్థి దైనంపెల్లి కళమ్మ, దమ్మన్నపేటలో సర్పంచ్ అభ్యర్థి సొప్పరి రాజేష్, ఓగులాపూర్‌లో సర్పంచ్ అభ్యర్థి మన్నెం ప్రకాశ్‌రెడ్డి, తక్కెళ్ల పహాడ్‌లో సర్పంచ్ అభ్యర్థి కొతపెల్లి మానస, ముస్త్యాలపల్లి సర్పంచ్ అభ్యర్థి తోట కల్పనా రాజకుమార్ గెలుపు కోసం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఓటర్లను ఓట్లు అభ్యర్థించారు.

## - భూపాలపల్లి ఎమ్మెల్యే

హనుమకొండ జిల్లా శాయంపేట మండలం కొప్పుల, హుస్సేన్ పల్లి, శాయంపేట తదితర గ్రామాల్లో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయిస్తానని, ఇక్కడ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను ఓటేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

## - మాజీ ఎమ్మెల్యే చల్లా ప్రచారం

పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి దామెర మండలం దమ్మన్నపేటలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి దుబాసి నవీన్‌కు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో పచ్చగా ఉన్న తెలంగాణను కాంగ్రెస్ ప్రభుత్వం నాశనం చేసిందని మండిపడ్డారు. రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం అధోగతి పాలైందన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే ఆత్మకూరు మండల కేంద్రంతోపాటు లింగండుగుపల్లి, పెద్దాపూర్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పెద్దాపూర్‌లో బీఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి వేల్పుల సురేశ్‌ను గెలిపించాలని ఓటర్లను కోరారు.

## - మాజీ ఎమ్మెల్యే గండ్ర ప్రచారం..

శాయంపేట మండలం పెద్దకోడెపాక గ్రామంలో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి దంపతులు ఎన్నికల ప్రచారం నిర్వహించి బీఆర్ఎస్ బలపరచిన సర్పంచ్ అభ్యర్థి కోగిల కళ్యాణి సదానందాన్ని, మైలారం ప్రచారంలో సర్పంచ్ అభ్యర్థి నూనె దివ్య తిరుపతిని గెలిపించాలని ఓటర్లను కోరారు.

## - పాలకుర్తిలో..

పాలకుర్తి మండల కేంద్రంలో స్థానిక ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీరెడ్డి తమ పార్టీ మద్దతుతో బరిలో ఉన్న అభ్యర్థులను గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. పాలకుర్తి మండలం తిరుమలగిరి పంచాయతీలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థిని గెలిపించాలని ఓటర్లను ఓట్లు అభ్యర్థించారు.







# చెక్ పోస్ట్ లో ఎస్పీ తనిఖీలు

అక్షరదర్బార్, కాళేశ్వరం: మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలను పురస్కరించుకుని మహదేవ్ పూర్ మండలంలోని కాళేశ్వరం అంతర్‌రాష్ట్ర చెక్‌పోస్ట్‌ను సోమవారం భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ సందర్శించి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా చెక్‌పోస్ట్ వద్ద చేపడుతున్న వాహన తనిఖీలు, అనుమానాస్పద వ్యక్తుల పర్యవేక్షణ, ఎన్నికల నియమావళి అమలు తీరును ఆయన పరిశీలించారు. ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అంతర్‌రాష్ట్ర సరిహద్దుల్లో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికల సమయంలో అక్రమ రవాణా, నగదు, మద్యం తరలింపును అడ్డుకునేందుకు నిరంతర తనిఖీలు కొనసాగించాలని ఎస్పీ సూచించారు. జిల్లాలో శాంతిభద్రతలకు భంగం కలగకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.



# నల్లబెల్లిలో ఫలించిన పెద్ది వ్యూహం

- స్థానిక ఎన్నికల్లో మెజారిటీ స్థానాల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు

అక్షర దర్బార్, నల్లబెల్లి : రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో నల్లబెల్లి మండలంలో బీఆర్ఎస్ పార్టీ మెజార్టీ సాధించి ముందంజలో నిలిచింది. మండలంలోని 29 గ్రామ పంచాయతీలకు గాను బీఆర్ఎస్ 16, కాంగ్రెస్ 12, బీజేపీ ఒక గ్రామ పంచాయతీ చొప్పున గెలుచుకున్నాయి. నల్లబెల్లి గ్రామంలో బీఆర్ఎస్ (టీఆర్ఎస్) బలపరిచిన అభ్యర్థి శ్రీమతి నాగేల్లి జ్యోతి ప్రకాష్ కాంగ్రెస్ అభ్యర్థిపై 843 ఓట్ల భారీ మెజార్టీతో విజయం సాధించారు. మండలంలో జరిగిన ఎన్నికల్లో పెద్ది రూపొందించిన వ్యూహం ఫలించిందని పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. నాయకులు, కార్యకర్తలను సమన్వయంతో సన్నద్ధం చేయడం ద్వారా తన స్వగ్రామ మండలంలో బీఆర్ఎస్ సత్తా చాటిందని తెలిపారు. కొన్ని గ్రామాల్లో త్రిముఖ పోటీ కారణంగా స్వల్ప తేడాతో ఓటములు ఎదురైనా, ఇంత భారీ మెజార్టీ నల్లబెల్లిలో గతంలో లేనిదని అన్నారు. విజయం అనంతరం నాగేల్లి జ్యోతి ప్రకాష్ పెద్ది ని కలుసుకోగా, ఆయన శుభాకాంక్షలు తెలియజేస్తూ నల్లబెల్లి గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని సూచించారు.

# ఆ రెండు గ్రామాలపై అందరి దృష్టి




- బీఆర్ఎస్ ముఖ్య నేతల గ్రామాల్లో తలపడుతున్న ప్రధాన పార్టీలు
- నర్సక్కపల్లి, వరికోల్ లో ఆసక్తి రేపుతున్న పంచాయతీ ఎన్నికలు
- గెలుపెవరిని వరిస్తుందనే అంశంపై ఉత్కంఠ




అక్షరదర్బార్, పరకాల : రాజకీయంగా ప్రాధాన్యతను సంతరించుకున్న ఆ రెండు గ్రామాల్లో పంచాయతీ ఎన్నికలు ఆసక్తి రేపుతున్నాయి. పొలిటికల్ సర్కిల్ లో ప్రస్తుతం అందరి దృష్టి ఈ గ్రామాలపైనే కేంద్రీకృతమైంది. అవే హనుమకొండ జిల్లా నడికూడ మండలంలోని వరికోల్, నర్సక్కపల్లి గ్రామాలు. ఇక్కడ ప్రధాన రాజకీయ పార్టీల మద్దతుదారుల మధ్య పంచాయతీ పోరు సర్వత్రా ఉత్కంఠ రేకెత్తిస్తుంది. బుధవారం పోలింగ్ జరగనుండటంతో వరికోల్, నర్సక్కపల్లి గ్రామాల్లో పంచాయతీ ఎన్నికల ఫలితాలపై హాట్ టాపిక్ నడుస్తుంది. ప్రధానంగా ఈ గ్రామాల్లో సర్పంచ్ పదవి ఏ పార్టీ మద్దతుదారును వరిస్తుందనేది చర్చనీయాంశమైంది.

**- వరికోల్ లో బీఆర్ఎస్ దూకుడు**

స్థానిక సంస్థల ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి వరికోల్. ఈ గ్రామంలో సర్పంచ్ పదవికి బీఆర్ఎస్ మద్దతుతో పంచాయతీ ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థి ప్రచారం ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి ఆశీస్సులతో ఉత్సాహంగా సాగుతోంది. రాష్ట్ర స్థాయి నేతల సహకారంతో ప్రచారం జోరుగా కొనసాగుతుండటంతో ఇక్కడ సర్పంచ్ స్థానంలో పోటీ రసవత్తరంగా మారింది. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో వరికోల్ గ్రామం ఆ పార్టీకి వన్ సైడ్ గా నిలవటం గమనార్హం. తాజాగా కాంగ్రెస్ మద్దతుదారుల గెలుపు కోసం ఈ గ్రామంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ప్రచారం నిర్వహించారు.

**- నర్సక్కపల్లిలో స్టార్ క్యాంపెయిన్**

ఇక బీఆర్ఎస్ లోని ముఖ్య నేతల స్వగ్రామం నర్సక్కపల్లి. ఎమ్మెల్సీ, శాసనసభ మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదనాచారిది ఈ గ్రామమే. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో తెలంగాణ రైతు రుణ విమోచన కమిషన్ ఛైర్మన్ గా పనిచేసిన నాగుర్ల వెంకటేశ్వర్ రావుది ఇదే గ్రామం. గతంలో ఆగ్రోస్ ఛైర్మన్ గా పనిచేసిన లింగంపల్లి కిషన్ రావు కూడా ఇదే గ్రామస్తుడు. రాజకీయంగా ప్రత్యేకతను సంతరించుకున్న ఈ గ్రామంలో ప్రస్తుతం పంచాయతీ ఎన్నికలు ఆసక్తికరంగా మారాయి. బీఆర్ఎస్ మద్దతుతో ఇక్కడ బరిలో నిలిచిన అభ్యర్థుల గెలుపు కోసం పార్టీ రాష్ట్ర నేతలు నాగుర్ల వెంకటేశ్వర్ రావు, లింగంపల్లి కిషన్‌రావు విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ గ్రామంలో కూడా కాంగ్రెస్ మద్దతుదారుల గెలుపు కోసం ఎమ్మెల్యే రేవూరి ప్రచారం నిర్వహించారు.

**- గెలుపెవరిదో..?**

మూడో విడత ఈనెల 17న పంచాయతీ ఎన్నికలు జరిగే ఈ రెండు గ్రామాల్లోనూ ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్ మద్దతుదారులైన అభ్యర్థుల మధ్య సర్పంచ్, వార్డు స్థానాల్లో హోరాహోరీ పోరు కొనసాగుతోంది. అభ్యర్థుల విస్తృత ప్రచారం, పార్టీల ముఖ్య నేతల హడావుడితో ఈ గ్రామాల్లో రాజకీయ వాతావరణం వేడెక్కింది. ప్రధాన పార్టీల్లో ఏ పార్టీ మద్దతుదారులను విజయం వరించనుంది అనే ఉత్కంఠ ఇక్కడ చోటుచేసుకుంది.

## నాగారంలో న్యాయం గెలిచింది

- బీఆర్ఎస్ బలపర్చిన అభ్యర్థిని గెలిపించిన గ్రామస్తులకు కృతజ్ఞతలు
- ఆపార్టీ మండల అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి



అక్షర దర్బార్, పరకాల: నాగారం గ్రామంలో జరిగిన స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ మద్దతుతో పోటీ చేసిన ఏరుకొండ రమాదేవి శ్రీనివాసు భారీ మెజార్టీతో విజయం సాధించడాన్ని పరకాల మాజీ వైస్ ఎంపీపీ, పరకాల మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు చింతిరెడ్డి మధుసూదన్ రెడ్డి స్వాగతించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయానికి, ధర్మానికి నిలబడి బీఆర్ఎస్ పార్టీని ఆశీర్వదించిన నాగారం గ్రామ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తల సమిష్టి కృషితో ఈ విజయం సాధ్యమైందని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ పలు కుయుక్తులు పన్నుతూ బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను బెదిరించేందుకు ప్రయత్నించిందని ఆరోపించారు. అయినప్పటికీ ప్రజలు ఏకతాటిపై నిలిచి ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ బీఆర్ఎస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించారని తెలిపారు. పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆశీస్సులతో నాగారం గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని అన్నారు.

## బీఆర్ఎస్ కార్యకర్తలకు ధన్యవాదాలు

**: మండల అధ్యక్షుడు బానోత్ సారంగపాణి**



అక్షర దర్బార్, నల్లబెల్లి : నల్లబెల్లి మండలంలో జరిగిన రెండవ విడత సర్పంచ్ ఎన్నికల్లో అహర్నిశలు కష్టపడి పనిచేసిన బీఆర్ఎస్ మండల పార్టీ నాయకులు, కార్యకర్తలకు మండల పార్టీ అధ్యక్షుడు బానోత్ సారంగపాణి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. అధికార పార్టీ కంటే ఎక్కువ సంఖ్యలో సర్పంచ్ స్థానాలు సాధించడంలో గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తల కృషి అభినందనీయమని ఆయన కొనియాడారు. ఈ విజయానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. అలాగే, ఈ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచులకు బీఆర్ఎస్ మండల పార్టీ తరపున శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజల ఆశయాలకు అనుగుణంగా సేవలు అందించాలని ఆయన కోరారు.

## అబద్ధపు కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలి

**పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి**

అక్షరదర్బార్, పరకాల: ప్రస్తుత సర్పంచ్ ఎన్నికల్లో అబద్ధపు వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. సోమవారం నడికుడ మండలం నార్లాపూర్ గ్రామంలో బీఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి పిల్లల తిరుపతి గెలుపు కోసం జరిగిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడంలో విఫలమైందని, ప్రజలకు చేసింది ఏమీ లేదని విమర్శించారు. రైతు రుణమాఫీ, పింఛన్లు, మహిళలకు ఆర్థిక సాయం వంటి హామీలను విస్మరించిందని ఆరోపించారు. గ్రామాలకు వచ్చి చెప్పే కాంగ్రెస్ నాయకుల మాటలను ప్రజలు నమ్మవద్దని, సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు మద్దతు ఇవ్వాలని ఆయన పిలుపునిచ్చారు.



## 3వ విడతకు పకడ్బందీ ఏర్పాట్లు



**కలెక్టర్ రాహుల్ శర్మ**

అక్షర దర్బార్, భూపాలపల్లి : 3వ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయం నుంచి కాటారం, మల్హర్, మహదేవపూర్, మహా ముత్తారం మండలాల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ నెల 16న పోలింగ్ మెటీరియల్ పంపిణీ, 17న ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్, మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు నిర్వహించనున్నట్లు తెలిపారు. వయోవృద్ధులు, దివ్యాంగుల కోసం వీల్ చైర్లు అందుబాటులో ఉంచాలని, క్రిటికల్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్, మైక్రో అబ్జర్వర్లు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. మొదటి రెండు విడతలు విజయవంతంగా నిర్వహించిన అధికారులను అభినందిస్తూ, అదే స్ఫూర్తితో 3వ విడతను కూడా విజయవంతం చేయాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ట్రైని డిప్యూటీ కలెక్టట్ నవీన్ రెడ్డి, డీపీఓ శ్రీలత, డీఈఓ రాజేందర్, డీఆర్డీఓ బాలకృష్ణ, ఎంపీడీఓలు, తహసీల్దార్లు, ఎంపీఓలు, ఏపీఎంలు తదితరులు పాల్గొన్నారు.

## రేకంపల్లి సర్పంచ్ గా జీపీ వర్కర్



అక్షర దర్బార్, దుగ్గొండి : గ్రామ పంచాయతీ ఎన్నికల్లో రేకంపల్లి గ్రామానికి చెందిన మల్టీపర్పస్ వర్కర్ కొలువురి సుజాత సర్పంచ్‌గా ఘన విజయం సాధించారు. నర్సంపేట నియోజకవర్గం దుగ్గొండి మండలం రేకంపల్లి గ్రామంలో జరిగిన రెండో విడత ఎన్నికల్లో ఆమె గెలుపు సాధించడం విశేషంగా నిలిచింది. పారిశుద్ధ్య కార్మికురాలిగా పనిచేస్తున్న సుజాత, భర్త కొలువురు శ్రీనివాస్ అనారోగ్యంతో మృతి చెందిన అనంతరం మల్టీపర్పస్ వర్కర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మద్దతుతో పోటీ చేసి ప్రజల విశ్వాసాన్ని పొందారు. సర్పంచ్‌గా గెలవడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ ఆమెను అభినందించారు. ఈ సందర్భంగా సుజాత మాట్లాడుతూ గ్రామాభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తానని, తనపై నమ్మకం ఉంచిన గ్రామ ప్రజలకు, పార్టీ నాయకత్వానికి రుణపడి ఉంటానని తెలిపారు. అనంతరం గ్రామస్తులు ఆమెను శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## చిట్యాల పీహెచ్సీలో ప్రసవ
# సేవలు పునఃప్రారంభం



అక్షర దర్బార్, చిట్యాల : చిట్యాల మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో కాన్పు వైద్య సేవలు మళ్లీ పునఃప్రారంభమైనట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. ఎ. శ్రీకాంత్ సోమవారం తెలిపారు. ఆసుపత్రిలో అన్ని రకాల వైద్య సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని, పరిసర గ్రామాల గర్భిణీ మహిళలు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ప్రసవ సమయంలో మహిళలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వైద్య సేవలు అందిస్తామని తెలిపారు. ఆసుపత్రిలో గైనకాలజిస్ట్, పిల్లల వైద్య నిపుణులు, మత్తు వైద్యులు, డ్యూటీ డాక్టర్లు నిరంతరం అందు బాటులో ఉంటారని డా. శ్రీకాంత్ వెల్లడించారు.

## 73 మందికి
# షోకాజ్ నోటీసులు

- ఎన్నికల విధులకు గైర్హాజరు ఫలితం

అక్షరదర్బార్, భూపాలపల్లి: ఎన్నికల విధులు అత్యంత కీలకమైన వని, ఇవి చట్టబద్ధమైన బాధ్యతలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ రాహుల్ శర్మ పేర్కొన్నారు. ఆదివారం జరిగిన రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల విధులకు గైర్హాజరైన సిబ్బందికి షోకాజ్ నోటీస్ లు జారీ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ 73 మందిలో పీఓ, ఓపీఓలు ఉన్నట్లు కలెక్టర్ వెల్లడించారు. ఎన్నికల విధులకు హాజరు కాకపోవడాన్ని తీవ్రంగా పరిగణించబడుతుందని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో రెండో దశ పోలింగ్ సమయంలో విధులకు హాజరు కాని సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ చేసి, ఎందుకు ఎన్నికల సంఘం నిబంధనల మేరకు క్రమశిక్షణ చర్యలు తీసుకోకూడదో వివరణ ఇవ్వాలని ఆదేశించినట్లు తెలిపారు. నిర్దేశిత గడువులోపు సరైన వివరణ ఇవ్వని పక్షంలో ఎన్నికల నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 17న జరుగనున్న 3వ దశ ఎన్నికలకు విధులు కేటాయించిన సిబ్బంది తప్పనిసరిగా విధులకు హాజరు కావాలని, గైర్హాజరు అయితే చర్యలు తీసుకుంటా మని ఆయన స్పష్టంచేశారు.



# కత్తెర గుర్తు గ్రామ అభివృద్ధికి మెట్టు..

ధర్మారం సర్పంచ్ అభ్యర్థి స్వరూప ఐలయ్య

అక్షర దర్బార్, పరకాల: కత్తెర గుర్తు గ్రామ అభివృద్ధికి మెట్టు అని కాంగ్రెస్ పార్టీ తరఫున సర్పంచ్‌గా పోటీ చేస్తున్న భాష బోయిన స్వరూప ఐలయ్య అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలందరూ పార్టీకి మద్దతు ఇస్తున్నారని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధి లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తూ ప్రజల నమ్మకాన్ని సంపాదించుకున్నామని చెప్పారు. సర్పంచ్ ఎన్నికల్లో ప్రజల సంపూర్ణ మద్దతుతో భారీ మెజార్టీతో గెలుపొందు తాననే విశ్వాసాన్ని ఆయన వ్యక్తం చేశారు. గ్రామంలో బైక్ ర్యాలీతో పాటు ఇంటింటి ప్రచారంతో ముందుకు సాగుతున్నామని, ప్రచారా నికి ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందన్నారు. ఈసారి మండ లంలోనే అత్యధిక మెజార్టీతో గెలిచి గ్రామాభివృద్ధికి మరింత కృషి చేస్తానని భాష బోయిన స్వరూప ఐలయ్య తెలిపారు.

# కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థులను గెలిపించాలి

జిల్లా కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు బంక సరళాదేవి



అక్షర దర్బార్, పరకాల: పరకాల నియోజకవర్గంలో ఈ నెల 17న జరగనున్న స్థానిక సంస్థల మూడో విడత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులను గెలిపించాలని మహిళా కాంగ్రెస్ హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు బంక సరళాదేవి పిలుపుని చ్చారు. పల్లె ప్రజల ఆశీర్వాదమే కాంగ్రెస్ పార్టీకి బలమని ఆమె పేర్కొన్నారు. తెలంగా ణలో ప్రజా ప్రభుత్వం రాకెట్ వేగంతో అభివృద్ధి చేస్తోందని, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి నాయకత్వంలో నియోజకవర్గం ముందుకు సాగుతోందని తెలిపారు.ఈ సందర్భంగా నడికూడ మండలం సర్వాపురం గ్రామంలో గడపగడపకు వెళ్లి ఓటును అభ్యర్థించారు. కార్యక్రమంలో పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మహిళా వైస్ ప్రెసిడెంట్, సోమ కరుణశ్రీ, దువ్వ రేవతి, బ్లాక్ ప్రెసిడెంట్, బొంత సుజాత, ప్రధాన కార్యదర్శి, ఇమ్మడి ఝాన్సీ రాణి, నడికూడ మండల అధ్యక్షురాలు, భోగం కమల, మాజీ వార్డ్ మెంబర్, ఇందిరమ్మ కమిటీ మెంబర్, కాంగ్రెస్ నాయకురాలు లక్కం వసంత శంకర్ పాల్గొన్నారు.



## మల్లికాంబ మనోవికాస కేంద్రంలో
# వైద్య శిబిరం

- ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

అక్షరదర్బార్, హనుమకొండ: తెలంగాణ తెలుగు అమెరికా సంఘం ఆధ్వర్యంలో హనుమ కొండలోని మల్లికాంభ మనో వికాస కేంద్రంలో మానసిక వికలాంగుల కోసం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని సోమవారం వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వారి సతీమణి నాయిని నీలిమరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మానసిక వికలాంగుల సంరక్షణ సమాజ బాధ్యత అని, వారికి అవసర మైన వైద్య సేవలు అందించడం ద్వారా వారి జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని అన్నారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు. శిబిరంలో వైద్యులు మానసిక వికలాంగులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి, అవసరమైన వైద్య సలహాలు అందించారు. కేంద్ర నిర్వాహ కులు, తెలంగాణ తెలుగు అమెరికా సంఘం ప్రతినిధులు ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. అమెరికాలో స్థిరపడినప్పటికి సొంత గడ్డ మీద మమకారంతో సామాజిక సేవ కార్యక్రమాలు చేయడం పట్ల వారిని ఎమ్మెల్యే అభినందించారు.




# తిమ్మంపేటలో రికార్డు స్థాయిలో గెలుపు

935 ఓట్ల మెజార్టీతో గెలుపొందిన మెడెం శ్రీలతమల్లేష్



దుగ్గొండి అక్షర దర్బార్ : నర్సంపేట డివిజన్ వ్యాప్తంగా జరిగిన మొదటి, రెండవ విడత స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక మెజార్టీ రికార్డుతో తిమ్మంపేట గ్రామ సర్పంచ్ మోడెం శ్రీలత మల్లేష్ విజయం సాధించారు. దుగ్గొండి మండలం తిమ్మంపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మద్దతు సర్పంచిగా బర్లోరేసిన సిపిఐ ఎంఎల్ అభ్యర్థి మోడం శ్రీలత మల్లేష్ తన ప్రత్యర్థి పై 935 ఓట్ల మెజార్టీతో విజయం సాధించి రికార్డ్ సృష్టించింది.తిమ్మంపేట గ్రామంలో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో 2374 ఓట్లు పోల్ కాగా 1586 ఓట్లు శ్రీలతకు వచ్చాయి దీంతో 935 ఓట్ల మెజారి టీతో గెలిచి నట్లు ప్రకటిం చారు. నర్సంపేట డివిజన్లోని తిమ్మంపేట గ్రామంలో గెలుపొందిన సర్పంచ్ అభ్యర్థిది అత్యధిక మెజార్టీ విశేషం



# కాంగ్రెస్ లో చేరిన బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి చంద్రమౌళి

కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే

అక్షర దర్బార్ శాయంపేట: శాయంపేట బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి వలుపదాసు చంద్రమౌళి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయనకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా చంద్రమౌళి మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం చేపడుతున్న పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితుడినై పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. ఈ సర్పంచ్ ఎన్నికల్లో శాయంపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ బలపరి చిన సర్పంచ్ అభ్యర్థి బాసాని శాంత – రవిలకు తన పూర్తి మద్దతు తెలుపుతున్నట్లు చెప్పారు.



# విజేతలకు 'కొండా' సన్మానం

అక్షరదర్బార్, గీసుకొండ: పంచాయతీ ఎన్నికల్లో వివిధ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ మద్దతుతో బరిలో దిగి గెలుపొందిన విజేతలను మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు సోమవారం సన్మానిం చారు. ఆదివారం జరిగిన రెండో విడత పంచాయతీ ఎన్నికల్లో వరంగల్ జిల్లా గీసుకొండ మండలంలోని వివిధ గ్రామాల్లో సర్పంచ్, వార్డు స్థానాల నుంచి కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులు గెలుపొందారు. వీరిలో మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు వర్గీయులు కొందరు ఉన్నారు. సోమవారం వీరు మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావును కలవగా ఆయన సన్మానించారు. పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన సర్పంచ్ లు, వార్డు సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.




# మీ గొంతుక!
# మీ నమ్మకం!

## అక్షర దర్బార్

ప్రతి అక్షరం.. ప్రజా సంక్షేమం!

## ఎందుకు అక్షర దర్బార్?

- **నిజమైన వార్తలు** : నిష్పక్షపాతంగా, పారదర్శకంగా వార్తలను అందిస్తాం.
- **మీ సమస్యల పరిష్కారం** : స్థానిక సమస్యల నుండి ప్రభుత్వ పథకాల అమలు వరకు, మీ ప్రతి సమస్యను వెలుగులోకి తెస్తాం.
- **సమాజహితమే లక్ష్యం** : ప్రజల గొంతుకగా మారి, సామాజిక బాధ్యతతో పనిచేస్తాం.
- **ఈ-పేపర్ అందుబాటులో** : ఎక్కడ ఉన్నా, ఎప్పుడైనా మీ వార్తలను చదవండి.

డిజిటల్ విప్లవంలో భాగంకండి!

"అక్షర దర్బార్" ఈ-పేపర్ కోసం QR కోడ్‌ను స్కాన్ చేయండి.
వేగంగా, సులభంగా వార్తలను పొందండి.

## ప్రతిరోజు మీ ఇంటికి, మీ మనసుకి చేరువగా "అక్షర దర్బార్"!

# మీ నమ్మకమే మా బలం!

Printed, Published & Owned by VEMULA RAJESHWER RAO, printed at VR PUBLICATIONS, H.NO 7-1-364/16/A, Sriram Nagar, Padmakshi gutta colony, Hanamkonda, Pin 506001, Telangana State.
Editor : VEMULA RAJESHWAR RAO, Email : akshardarbarnews@gmail.com, Office No:7680992278 *RNI NO.TELTEL/2022/81915